RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 04 పేజీలు: 12 బుధవారం 18 జూన్ 2025

# ఫోన్ ట్యాపింగ్ తో గతంలో ఓడిపోయాం



ప్రజా గొంతుక డెస్క్ గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసింది'ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం” అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు

# 3 ఎకరాల వరకు రైతు భరోసా నిధుల జమ



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. ఈ రోజు 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయివ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు (జూన్ 17న) 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు.ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

## జూన్ 20న అన్నదాత సుఖీభవ



ప్రజా గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. జూన్ 20న అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని తాజాగా ప్రకటించారు. అయితే, రైతులు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం పొందాలంటే ఈ కేవైసీ చేసుకోవాలని అధికారులు తెలిపారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం సమావేశం




ప్రజా గొంతుక డెస్క్ బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 18వ తేదీన బుధవారం నాడు సాయంత్రం 4 గంటలకు సచివాలయంలోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో ఆల్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అఖిలపక్ష ఎంపీలను అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు.

# జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లకై జులై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్‌రోకో కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి చేస్తామన్నారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషం ఏంటో చూపిస్తాం. ఢిల్లీ పాలనకు సెగ తాకేలా రైల్ రోకో ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించనివ్వబోవం. 42 రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది.




# ఎల్ఆర్ఎస్ గడువు పెంపు



ప్రజా గొంతుక డెస్క్ లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 25 శాతం రాయితీతో క్రమబద్ధీకరణకు మరోసారి ఈ నెల 30 వరకు గడవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.మే 31తో గడువు ముగియగా అధికారుల అభ్యర్థన మేరకు ఈనెల 30 వరకు పొడిగించింది.

# ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు



ప్రజా గొంతుక డెస్క్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మరోసారి కీలక పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీ వేంకటేశ్వర స్వామి సేవల విస్తరణతో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా టీటీడీ అనేక ప్రగతిశీల కార్యక్రమాలను చేపట్టింది.రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం పేరు మార్పు. తిరుమలకు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయానికి శ్రీవారి అంతర్జాతీయ విమానాశ్రయం గా పేరు పెట్టాలని టీటీడీ ప్రతిపాదించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖకు అధికారిక లేఖ రాయాలని నిర్ణయించడంతో, భవిష్యత్‌లో తిరుమలకు వచ్చే భక్తులకు శ్రీవారి పేరుతోనే విమానాశ్రయం స్వాగతం పలికే అవకాశముంది.

# ఏపీలో ఆర్బీఐ కార్యాలయం ఏర్పాటు




ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ లో ఎట్టకేలకు ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ప్రాంతీయ కార్యాలయం ప్రారంభమైంది. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని స్టాలిన్ సెంట్రల్ భవన్‌లోకార్యాలయాన్ని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రబిశంకర్ ప్రారంభించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025

# నిఖా మహోత్సవంలో పాల్గొన్న....
## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:17



నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంబాలాజీ ఫంక్షన్ హాల్ నిడమనూరు మండల కేంద్రం నందు.... అనుముల మండలం, హజారి గూడెం గ్రామ వాస్తవ్యులు..... గ్రామ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు షేక్ వహబ్ యొక్క కుమార్తె నిఖా మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు. గుర్రంపోడు తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,ముస్లిం మైనార్టీ నాయకులు, అబ్దుల్ హలీం,అంజాద్ ఖాన్, హాజరీ గూడెం ఉప సర్పంచ్ జలీల్ పాషా,యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం,షరీఫ్,మండల బి.ఆర్.యస్ పార్టీ అధికార ప్రతినిధి చేగొండి కృష్ణ యాదవ్,శీలం శ్రీను,మన్నెం వెంకటేశ్వర్లు, బసీద్,పాషా,మట్టారెడ్డి,సంద్రాల వెంకన్న,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం
## భవిష్యత్తును రక్షిద్దాం...!

అమ్మ పేరు మీద ప్రతీ ఒక్కరూ మొక్కను నాటాలి.బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశంలో బిజెపి పార్టి కార్యకర్తలకు సామాన్య ప్రజాలకు అమ్మ పేరు మీద ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటాలని పిలునిచ్చారు.పర్యావరణాన్ని కాపాడుదాం భవిష్యత్తును రక్షిద్దాం అనే సంకల్పంతో దేశంలో ప్రతిఒక్కరు మొక్కలు నాటడం జరుగుతుంది.అందులో భాగంగా కుల్కచర్ల మండల చెల్లపూర్ గ్రామంలో బూత్ అధ్యక్షులు రామకృష్ణ పొలంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి,బీజేపీ మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, కార్యదర్శి రామచంద్రయ్య, పుట్టపాటి అంజి,పి.చెన్నయ్య, పి.కృష్ణయ్య,సి.వెంకటయ్య,సి.అంజిలయ్య,బి.బాబు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ రాఘవ బంగారు గారి
## కుటుంబ సభ్యులను పరామర్శించిన

-మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 17( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డౌదర్ పల్లిలో జర్నలిస్ట్ రాఘవ బంగారు తండ్రి కొండపల్లి బోర్సగారి తెలుగు నాగన్న అనారోగ్యం కారణంగా సోమవారం సాయకాలం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి.యస్.కేశవ్ వారి స్వగృహానికి వెళ్లి నాగన్న పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు.కేశవన్న గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిబి ముక్త అభియాన్

క్షయ వ్యాధ,రక్తపోటు,హెచఐవి, ధూమపానము,మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన సదస్సు.
డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని మందిపల్ సబ్ సెంటర్ పరిధిలో కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధ,రక్తపోటు,హెచఐవి, ధూమపానము,మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు.అవసరమైన వారికి టీబీ టెస్ట్ డోస్ 10 మందికి ఇవ్వడం జరిగింది.ఎక్రే పరీక్షకు 12మంది పంపించినారు.అవసరమైన వారికి టీబీ పట్ల పరీక్షలు చేయించినారు. 15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలని సూచించారు.పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును.అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు.ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి 42 మందికి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్టం రాజశేఖర్,సూపర్వైజర్ విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ అంజు నాయక్,గోపాల్,టిబి హెల్త్ విజిటార్ రాజు నాయక్,మరియు ఏఎన్ఎం శ్రీలత,ఆశలు,ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా
## కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 17:



హైదరాబాద్ ఎమ్మెల్యే కోట్రాసులో నర్సాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శల్వతో సత్కారం చేసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండల నాయకులు కొల్చారం,కౌడిపల్లి మండల నాయకులు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, చిలుముల శేష సాయి రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, చిలుముల విక్రం రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, చిన్న చిన్నం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఫుల్ సింగ్, బాసంపల్లి శ్రీనివాస్, మంతూర్ రమేష్, జంగం వెంకటేష్,ఈషాగోని శంకర్, కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రముఖులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా
## కలిసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజ కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తొ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాధపూర్వకంగా కలిసినారు అనంతరం మంత్రి మాట్లాడుతూ.ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్రంలో మైనింగ్ మరియు కార్మిక శాఖల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారుకాకా కుటుంబానికి కార్మికులకు విడదీయలేని అనుబంధం ఉంది అదే స్ఫూర్తితో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారురాష్ట్రంలో ఎక్కడ కూడా అక్రమ ఇసుక దందాలు నడవవని దాని ద్వారా వచ్చే రాయల్టీతో ప్రభుత్వానికి మరిన్ని నిధులు సమకూరుస్తానని తెలియజేసినారు

# ఆర్మీ జవాన్ కు ఘనంగా సన్మానం

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి కొద్దిరోజుల క్రితం జరిగిన ఆపరేషన్ సింధూరులో పాల్గొని నేడు స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వారికి ఘనంగా స్వాగతం చెప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కొన్ని రోజుల క్రితం జరిగిన ఆపరేషన్ సిందూర్ లో చనిపోయిన అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# అమరవాయి గ్రామ అంగన్వాడి సెంటర్లో
## అన్నప్రాస అక్షర అభ్యాసం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో నేడు అంగన్వాడి సెంటర్లో నూతన శిశు వులకు అక్షర అభ్యాసంపిల్లలతల్లిదండ్రులతోపాటు అంగన్వాడీ టీచర్లు శిశువులకు అక్షర అభ్యాసం నిర్వహిస్తూ..మన అంగన్వాడి సెంటర్ శిశువులకు దేవాలయం లాంటిది అన్నారు. మరియు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ..నూతన శిశువులను అంగన్వాడి సెంటర్కు అలవడి చేసుకునే బాధ్యత మాపై 100% ఉంటుందని అన్నారు. శిశు వులకు ప్రతి సంవత్సరం అక్షర అభ్యాసం జరపాల్సిందే అన్నారు. చిన్న శిశువులను మూర్తిమత్వ భావాలు సృజనాత్మకత అలాగే ఆట పాటతో అలంకరించే విద్యా ప్రమాణాలతో పిల్లలకు నేర్పుతామని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ.. అన్నప్రాస ద్వారా శిశు వులకు,బాలింతలకు, కిశోర బాలికలకు, ఆహార పదార్థాలు, పాలు, గుడ్డు, అన్నం, అన్నప్రాస జరుపుతాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో పరశురాముడు సూపర్వైజర్ వాసంతి అంగన్వాడీ టీచర్లు పద్మ, తిమ్మమ్మ,యశోద, హెల్పర్ తిమ్మలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఒక మార్పు అభివృద్ధికి మలుపు.

మేడిపల్లి మండలం 17 జూన్ 2025

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ నందు వ్యర్థ పదార్థాల ఏవిధంగా వేరు చేయాలి పొడి చెత్త తడి చెత్త ఎలక్ట్రానిక్ వస్తువులను ఏ విధంగా వేరు చేయాలి అనే విషయాలపై 25వ డివిజన్లోని మహిళలకు వార్డు ఆఫీసర్ జి లీలా కృష్ణ ఆధ్వర్యంలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో జవాన్స్ సుధాకర్, ప్రకాష్ తోపాటు మహిళలు మహేశ్వరి ,మాత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని,...

-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,
-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, స్లాట్ బుకింగ్ విధానం, పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విభాగాల వారీగా చేపట్టిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది స్లాట్‌లు బుక్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఎంత మేరకు క్లియర్ చేస్తున్నారని అడిగే వివరాలు తెలుసుకున్నారు. మౌలిక వసతులు, మానవవనరుల అంశాలను వివరణాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే దృక్పథంతో సదరం స్లాట్‌ల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. అల్పదృష్టి, వినికిడి లోపం తదితర దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. వచ్చిన దరఖాస్తుల వివరాలను డిజిటల్‌గా నమోదు చేయాలని సూచించారు. వచ్చే నెలలో మెగా క్యాంప్ నిర్వహించి పెండింగ్ దరకాస్తులను పూర్తిగా క్లియర్ చేయాలన్నారు. ఆయా దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సి.టీ స్కాన్ సేవలు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, వైద్య సిబ్బంది,ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి బడిబాట కార్యక్రమ అవగాహన...

పిల్లల తల్లిదండ్రులకు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా.. నేడు చిన్న శిశువులకు అలంకరణ విద్య ప్రమాణాలతో ప్రత్యక్ష దృశ్యం చూపెడుతూ.. శిశువుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ.. రోజు శిశువులకు అంగన్వాడి సెంటర్లకు అలవాడిక తల్లిదండ్రులు కూడా మాతోపాటు నేర్పాలి అన్నారు. చిన్న శిశువులు అలవాడిగా కోసం మీరు సెంటర్ దగ్గరికి వచ్చి శిశువులను అప్పజెప్పే ప్రయత్నం ప్రతి ఒక్క తల్లిదండ్రులు చేయాలని అంగన్వాడీ టీచర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# అంబులెన్స్ లోనే ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

చాకచక్యంగా ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బంది..
ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//మండల కేంద్రంలోని



ఇప్పలగడ్డ గ్రామంలో మంగళవారం ఉదయం7: 35 నిమిషాలకు ఇప్పలగడ్డ తండాకు చెందిన మాలోతు. శ్రావణి %ఌ/శీ% సురేష్ పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా వెంటనే బయలుదేరిన బచ్చన్నపేట 108 సిబ్బంది అంబులెన్స్ లో శ్రావణిని తీసుకొని వెళుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి భాస్కర్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్ లోనే సాధారణ ప్రసవం చేయగా పండంటి ఆడపిల్ల కు జన్మనిచ్చింది మెరుగైన వైద్యం కోసం జనగామ మాతా శిశు హాస్పిటల్ కి తరలించడం జరిగింది కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బంది పైలట్ సురేష్ ఈఎంటి భాస్కర్ లను అభినందించారు .



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి

ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ ప్రతివారం జ్ఞాన పూలమాల ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 17 జూన్ 2025.

ప్రతి మంగళవారం రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది . ప్రస్తుతం208వారం పూలమాలము %ఄ%విజయ్ కుమార్ శ్రామిక్ , జీవన్ శ్రామిక్ సుధాల సురేష్ ఎం గోపి వెయ్యడం జరిగినది. వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది .ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ .



# స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతు భరోసాతో రైతులకు ఏర

రైతన్న మళ్లీ మోసపోతే గోస పడతారు
పిఎసిఎస్ వైస్ చైర్మన్ దుదిపాల తిరుపతిరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూన్ 17 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాతో ఏర వేసి మోసం చేస్తున్నారని శాయంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ దుదిపాల తిరుపతి రెడ్డి రైతులు మళ్లీ మోసపోతే గోసపడతారని రైతులను కోరారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని నా నాలుగు దఫాలుగా రైతులకు భరోసా ఎగనామం పెట్టి కేబినెట్ కమిటీ అని సంవత్సరం పాటు కాలయాపన చేస్తూ ఇప్పటికీ కొందరు రైతులకు రైతుబంధు అందకుండా రెండు ఎకరాలు ఒక సారి అని నాలుగు ఎకరాలు ఒకసారి అని మాటలు చెబుతూ తీరా ఇప్పుడు స్థానిక ఎన్నికలు గుర్తుకు రావడంతో రైతులకు రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఓట్లు వేసుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ మళ్ళీ రైతులను మోసం చేస్తుందని ఇకనైనా రైతులు గుర్తుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు.



# రైతులఅందరికీ రైతు భరోసా వెంటనే చెల్లించాలి

కౌలు రైతులకు భూమి లేని వారికి ఇచ్చిన హామీ ప్రకారం యాసంగి వర్షాకాలం తో కలిపి 12 వేల రూపాయలు చెల్లించాలి. తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా మరియు కౌలు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పంటకు చెల్లించాల్సిన 6000 రూపాయలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు ఇల్లందకుంట లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రైతులతో పాటు , కౌలు రైతులకు, భూమి లేని కూలీలకు, తక్షణం రైతు భరోసా కింద యాసంగి వర్షాకాలం సీజన్ కు కలిపి 12000 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయాలని రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదు ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. అందులో కౌలు రైతులకు వ్యవసాయ కూలీల ఊసే లేదు అని అన్నారు. 2025' 26 ఈ సంవత్సర వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని లేనియెడల రైతు సంఘాలు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలను, కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి..
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



రైతుబంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి,, ఇ సందర్భంగా మాట్లాడుతూ..ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొని రైతు బందు నిధులు విడుదల చేయడం పట్ల దన్యవాదాలు తెలుపుతున్నం అని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, తనుగుల తాజా మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి మాట్లాడారు.ప్రస్తుత పంట సాగు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త రైతులకు ఈ బెట్టుబడి సహాయం ఎంతో లబ్ధి చేకూరుతుందని రామస్వామి అన్నారు. నిజానికి రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025

# రామకృష్ణాపూర్ లో లయన్స్ క్లబ్, గోల్డెన్ జూబ్లీ, ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ %డ% లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణపూర్ వారు సంయుక్తంగా బి జోన్ శ్రీ లక్ష్మి గణేష్ టెంపుల్ మండపంలో ఉదయం 9: 30 గంటల నుండి ఉచిత వైద్య శిభిరం, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది .వైద్య శిభిరంలో 150 మందికి పరీక్ష నిర్వహించినారు 35 మందిని ఆపరేషన్ అవసరం కాగా ఈనెల 30 తేది. సోమవారం నాడు మంచిర్యాల నుండి రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించబడును అని వీరికి. ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత భోజనము బస్సు సౌకర్యం కల్పించడమైనదని సందర్భంగా లయన్స్ క్లబ్ వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోలయన్ డాక్టర్ సుగుణాకర్ రెడ్డి 32 ఓ జి జిల్లా విజన్ సెక్రటరీ మోదుంపురం వెంకటేశ్వర్ డి సి ఐ క్యాంపస్ లత రాజేష్ ఖన్నా గాజుల అధ్యక్షులు రామకృష్ణపూర్ లయన్ శ్రీనివాస్ రెడ్డి పాకాల కార్యదర్శి రామకృష్ణపూర్ లయన్ ఆడెపు లక్ష్మణ్ కోశాధికారి ప్రోగ్రాం ఛైర్పర్సన్ ఎస్ కిష్టయ్య. మంద వేణుగోపాల్ ఆడెపు తిరుపతి కంభగోని సుదర్శన్ గౌడ్ ఎన్.సత్యనారాయణ వేముల వెంకటేశం ఎముల దేవేందర్ రెడ్డి వనం సత్యనారాయణ పి రాజు గోక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# " సంకల్ప సభ "ను విజయవంతం చేయాలి

బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూన్ 17 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో గురువారం రోజున ఉదయం 10 గంటలకు వికసిత్ భారత్ యొక్క అమృతకాల సుపరిపాలన మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు గడిచిన సందర్భంగా "సంకల్ప సభ"ను నిర్వహించడం జరుగుతుందని బిజెపి మండల నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలలో పేదల సంక్షేమం పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలుపై కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని బలపరచడానికి సంకల్ప సభను నిర్వహించబడుతుంది కావున రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల పతాధికారులు సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు అందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రామకృష్ణ కోరారు.

# రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ చైర్మన్ వలిగొండ జూన్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి.





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భుఖ్య భీమా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రైతుల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు అంతేకాకుండా రైతులను రాజును చేయాలనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అనంతరం మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని సందర్భంగా తెలియజేశారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం కూడా పూర్తి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరన్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి ప్రజల్లో సంతోషాన్ని చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి నాయకులు కాసుల వెంకన్న గౌడ్ ఉక్కుర్తి స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారికే.సత్యనారాయణజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - ఆరెగూడెం ను మంగళ వారం రోజు న సందర్శించడం జరిగింది.జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణపాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూకఠోర శ్రమ, పట్టుదల, అంకితభావంతో కృషి చేసినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఉద్బోధించారు.మహానుభావులు అయిన వివేకానంద, అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ మొదలగు వారి జీవితచరిత్రలు అధ్యయనం చేయడం వల్ల సన్మార్గంలో నడవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నల్లెంకి శంకరయ్య బోధనా సిబ్బంది అయిన శ్వేత, విజయ్ ప్రతాప్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో రారాజులుగా రైతు సోదరులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు.. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్

రేవంత్ రెడ్డి పాలనలో రారాజులు రైతు సోదరులు అంటూ హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, మాట్లాడారు.వానాకాలం రైతు బరోసాని విడుదల చేసిన సర్కార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఒక్కరోజులోనే 2349.83 కోట్ల రూపాయల రైతు బరోసా ఇచ్చారన్నారు.41.25 లక్షలమంది రైతులకు లబ్ధి చేకూరింది అని మాట్లాడారు.ఎకరంలోపు రైతులకు రూ 812.6 కోట్లు విడుదల చేశారని తెలిపారు.రెండు ఎకరాల వరకు రూ 1537.2 కోట్లు చెల్లించరన్నారు.మొత్తంగ రెండు ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు రైతు బరోసా విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ ఎన్ఎస్యుఐ టౌన్ ప్రెసిడెంట్ బిసాడి వంశీ, యూత్ నాయకులు గోలి వంశీ తదితరులు పాల్గొన్నారు.






# అభిమానుల కొలహలం మధ్య కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.జన్మదినం సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళను అందించే విధంగా కృషి చేస్తా

ముత్తినేని వీరయ్య రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వ భూమిలో వికలాంగుల కోసం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి మోడల్ కాలనీగా తీర్చిదిద్ది వికలాంగులకు అందించే విధంగా కృషి చేస్తానని వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. హైదరాబాదులో మాజీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను తన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి సత్కరించారు. వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుని అడగగా వెంటనే స్పందించి వికలాంగుల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్ళను అందించే విధంగా కృషిచేసి వికలాంగుల మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉడుగు యాదయ్య గౌడ్, వరగంటి మహేందర్ గౌడ్, బొమ్మగోని రవి గౌడ్ పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక ను కలిసిన ముప్పిడి సైదులు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



రాష్ట్ర కార్మిక యువజన మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాదులోని నివాసంలో కలిశారు. ఇటీవల వివేక్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సైదులు గౌడ్ శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉండాడి సత్యనారాయణ,శామకూర రాజయ్య లు ఉన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

ప్రజా గొంతుక న్యూస్, జూన్ 17, చిన్నంబావి:-





%పెబ్బేరు ప్రాజెక్టు పెబ్బేరు మండలం లోని పెబ్బేరు 8 వ అంగన్వాడీ కేంద్రములో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేసి అనంతరం ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాల చెంచువాడ లో జాయినింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పెబ్బేరు ఇన్చార్జి సీడీపీఓ బాలీశ్వరి, సూపర్వైజర్ ఆసియా, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్న రాములు, మాధురి, అంగన్వాడీ టీచర్ రాధ, గర్భిణీ, బాలింతలు పాల్గొనడం జరిగింది.

## రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి రెండు కోట్లతో నిర్మించే గాంధీ విగ్రహం నుండి పోచమ్మ టెంపుల్ వరకు రెండు వరుసల బీటీ రోడ్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి పట్టణంలోని కన్నాల బస్తిలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్ మున్సిపల్ కార్యాలయం నుండి ఏఎంసి చౌరస్తా వరకు రెండు కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక చేయూత అందించిన పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ పట్టణం మంగళవారం భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న 21వ వార్డ్ చెందిన కాంగ్రెస్ కార్యకర్త,సోషల్ మీడియా టీం లో పనిచేసిన బోడసారయ్య ఇటీవల కిడ్నీ సంబంధిత నొప్పి తో అనారోగ్యబారిన పడిన విషయం తెలుసుకున్న పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 10000 ఆర్థిక సహాయం అందించి, కాంగ్రెస్ పార్టీ తరుపున మంత్రివర్యులు వివేక్ హాస్పిటల్ చికిత్స కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ సునీత, ఆకుల వెంకటస్వామి, బత్తుల వేణు,ఓజ్జే ముత్తయ్య,కుదిరే రామస్వామి, సోషల్ మీడియా టీం మెంబెర్స్ కుర్మ సురేందర్, ములుపొజు భాస్కర్,బోనగిరి రవీందర్,నాగుల అనిల్, రామ్ సాయి, బాలకృష్ణ, సాయి కిరణ్ గౌడ్,మల్లేష్,పసరకొండ కృష్ణ, మాస్కమ్ సంపత్,ఎల్పుల స్వామి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలి

మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు.....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కసరత్తు ప్రారంభించిందని అతి త్వరలో ఎన్నికలు నిర్వహించే సూచనలు కనిపిస్తున్నాయని కార్యకర్తలు నాయకులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు నిర్వహించాలని స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలని పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల హామీలో అమలుపరుస్తానన్న ఆరు గ్యారెంటీల అమలు కొరకు,గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి పనిచేయాలని అన్నారు. పోరాటాలు చేయకుండా ఏమీ సాధించలేమని వర్గ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. క్షేత్రస్థాయిలో వర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్ లో జమ చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. జూలై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మండల కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు ఆంగోతు వెంకటేశ్వర్లు షేక్ లాల దూదిగం బసవయ్య, జార్జి టెన్నిషన్ నాగులవంచ వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రయివేట్ పాఠశాలలు

బీజేపీ ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రైవేట్ పాఠశాలలు బడుగు, బలహీన వర్గాలపై దోపిడీకి పాల్పడుతున్నాయని బీజేపీ ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ తీవ్రంగా విమర్శించారు. అచ్చంపేటలో జరిగిన సమావేశంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. “పాఠశాలల్లో ప్రవేశానికి ముందు తక్కువ ఫీజులు అని చెబుతూ, చేరిన తర్వాత ఏవేవో పేర్లతో భారీగా వసూలు చేస్తున్నారు. పుస్తకాలు, టై, బెల్టులు వంటి లవాజముల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఇది చక్కటి వాణిజ్య ధోరణి. ముఖ్యంగా బడుగు వర్గాలే ఇక్కడ ఎక్కువ. తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని ఖర్చుపెట్టి పిల్లల విద్య కోసం తెగపోతున్నారు,” అని మండికారి బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా నడుచుకుంటున్నాయన్నారు. పట్టణ స్థాయిలో వసూలు చేసే ఫీజులనే గ్రామీణ ప్రాంతాల్లోనూ అమలు చేస్తుండటం దారుణమని పేర్కొన్నారు. పుస్తకాల ఖర్చే ఒక్కో తరగతికి రూ. 8,000 నుంచి రూ. 10,000 దాకా ఉంటోందని ఆయన తెలిపారు. ఈ దోపిడీకి తక్షణమే చెక్ వేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ, పద్మశాలి, ముదిరాజ్, సగర, తెలుగు, ఆరె కటిక కుమ్మరి, విశ్వ బ్రాహ్మణ, రాజపుత్, పెరిక, నాయీ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు బట్టి జగదీష్ గౌడ్, వనం శ్రీనివాసులు, ఆంజనేయులు, రాజు, రామకృష్ణ, బాలాజీ, శ్రీనివాసులు, జయరాం, శివకుమార్, తిరుపతయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం తో నోట్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలం దెందుకూరు ఎంపీపీఎస్ హెచ్‌లిడబ్ల్యు నందు 15వేలరూపాయలతో పాఠశాలలోని వారు 70 మంది విద్యార్థులకు రాత పుస్తకాలను జిల్లా కోఆర్డినేటర్ చుంచురామకృష్ణ వారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పెద్దలు పాలిమేర జీవన్ లైన్మెన్ 5000 యద్దనపూడి జ్యోతి 2000 మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం 8000 మొత్తం 15000 ఆర్థిక సహకారం తో పాఠశాలలోని విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ వై ప్రభాకర్ దెందుకూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పగిడిపల్లి శాంతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిశ్యామలరావుగ్రామ కార్యదర్శి బండి నాగేంద్ర బాబు అంగన్వాడీ టీచర్స్ పగిడిపల్లి సావిత్రి అంగన్వాడి ఆయా పి జ్యోతి స్కావెంజర్ ప్రమిల పాఠశాల శ్రేయోభిలాషులు పగిడిపల్లి సంజీవయ్య మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఏఎంసి డైరెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలం తోర్లపాడు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సహకారం తో పాఠశాల ఏకోపాధ్యాయులు నిమ్మగడ్డ గోపీచంద్ తోర్లపాడు తో%శీ%డల గోపవరం సాయిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి షేక్ కన్నా%శీ% సాహెబ్ చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ ల చేతుల మీదుగా విద్యార్థులకు అవసరమైన నోట్బుక్స్ పెన్నులు పెన్సిల్లు కం బాక్స్ లను అందించడం జరిగినది ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి సంకల్పంతో మదిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామీణ ప్రాంతంలో పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు అందుకు తగ్గట్టుగానే తల్లిదండ్రులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నటువంటి విధానాన్ని చూసి ప్రభుత్వ పాఠశాలలోనే తమ యొక్క బిడ్డలను చదివించుకోవాలని ఆలోచనతో ఉన్న తరుణంలో విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రవీణ్ బొబ్బిళ్ళ రాంబాబు ఐలపోగ నాగేశ్వరరావు చేబ్రోలు రాంబాబు చెబ్రోలు వెంకీ కాశీబోయిన సీతయ్య బాబు మామిళ్ల నరేష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య షేక్ ఉద్దండు కాశి బోయిన నాని శేషు కుమార్ వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో క్రీడా పోటీలు


గురువారావు చౌటుప్పల్ మండల విద్యాధికార
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



రాష్టంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 19న చౌటుప్పల్ మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి నందు నిర్వహించబడునని చౌటుప్పల్ మండల విద్యాధికారి ఏలికట్టే గురువా రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి ఎంపికలలో 3వ తరగతి పూర్తి చేసిన ప్రభుత్వ ప్రైవేట్ విద్యార్థిని విద్యార్థులు 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికలో అర్హులని తెలిపారు.ఎంపికలో పాల్గొనే వారు బోనఫైడ్,ఆధార్ కార్డు తీసుకొని రావాలనితెలిపారు.ఎంపిక విధానం 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల రన్నింగ్ షేటిల్ రన్ మెడిసిన్ బాల్పుట్ వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ అంశాలలో టెస్టులు నిర్వహించబడును. వివరాలకు లింగయ్య ను ఫిజికల్ డైరెక్టర్ 9949142439 ని సంప్రదించాలని తెలిపారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతికుటుంబానికి భరోసా

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గూడూర్ చిర్రకుంట తండా గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, టి పి సి సి సభ్యులు దశ్రు నాయక్ , మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు డివిజనల్ మేనేజర్ బండి వినయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ భూక్యా రాజ్ కుమార్ 2024 డిసెంబర్లో 66,000/పాలసీ చేశారని దురదృష్టవశాత్తు యాక్సిడెంట్లో పాలసీ కట్టిన మూడు నెలల తర్వాత యాక్సిడెంట్లో మరణించాడనీ శ్రీరామ్ జీవిత బీమా పాలసీ కట్టినందువలన అతని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు 12 లక్షల 43వేల 931/ రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందజేశామని తెలిపారు అదేవిధంగా ప్రతి కుటుంబంలో కుటుంబ యజమా ని తప్పనిసరి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాలని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి ఇబ్బంది లేకుండా కుటుంబం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, మరియు టీపీసీసీ సభ్యులు దశ్రు నాయక్, మరియు కేసముద్రం మాజీ సర్పంచ్ హరి నాయక్, చేతుల మీదుగా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు అలాగే వారి నామిని భూక్యా సునీతకు ప్రతినెల 2025 జూన్ నుండి 2044 అక్టోబర్ వరకు ప్రతినెల 6 వేల రూపాయలు పెన్షన్ కూడా ఆమె అకౌంట్ కి జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఫంక్షన్ ద్వారా మొత్తం 13 లక్షల పైన వస్తుందని మొత్తం 25 లక్షల పైన బాధిత కుటుంబానికి అందుతుందని కేవలం 56000 వేలు , ఒకే ఒక కిస్తే కట్టిన తర్వాత ప్రమాదం జరగడంతో ఇంత పెద్ద మొత్తంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా వారి కుటుంబానికి అందిస్తున్నామని తెలిపారు బ్రాంచ్ మేనేజర్ శరత్ కుమార్, మాట్లాడుతూ అందరూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయాలని కుటుంబానికి అండగా భరోసాగా ఉంటుందని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు గ్రామ సర్పంచ్ భీమా మరియు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ చంద్రశేఖర్, బాలు, రమేష్, సంజీవ్, మార్క రమేష్, రామూర్తి,నరేష్ సేల్స్ ఆఫీసర్స్ రాజేందర్ , సుధాకర్, నవీన్, బ్రాంచ్ ఎంప్లాయిస్ రమేష్, శివాలాల్, సాయికుమార్, నగేష్, నరేష్, లక్ష్మణ్, రఘుపతి ,గ్రామస్తులు పాల్గొన్నారు

# థీమ్ పార్కులో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన - కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ..

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 17జూన్ 2025





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ పరిధిలో, మల్లాపూర్ థీమ్ పార్కులో ఏర్పాటు నూతన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ 10 లక్షల రూపాయల %+ఎవీజ% నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కుకి వచ్చే వారికి, ఉదయం వాకింగ్ కు వచ్చే వారికి ఈ ఓపెన్ జిమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోగ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ డి ఈ రూపా ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానికులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, నెమలి రవి, కోతి యాదగిరి, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పద్మరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ రావు, బుసాని రఘు, చిన దుర్గయ్య, మెంద రఘు, రాపోలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజయ్య, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట అనుముల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో హాలియా.5 అంగన్వాడీ కేంద్రంలో,సామూహికఅక్షరాభ్యాసం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 17

అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రామ్స్ సందర్భంగా అనుముల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో హాలియా.5 అంగన్వాడీ కేంద్రంలో, సామూహిక అక్షరాభ్యాసం ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఉదయశ్రీ మేడం , మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ విద్య గురించి వివరించినారు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలని అంగన్వాడి కేంద్రాలలోనే జాయిన్ చేయాలని పేరెంట్స్ ని కోరడం జరిగింది తదుపరి, కొత్తగా అడ్మిషన్ అయిన పిల్లలచే అక్షరాభ్యాసం చేయించి పిల్లలకు స్నాక్ బాక్సులు గిఫ్ట్ గా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ మేడం,సూపర్వైజర్ రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ కల్పన,రాజ్యలక్ష్మి, నర్మద, విజయలక్ష్మి, వజ్రమ్మ,పుష్ప శోభారాణి, ఆయా పల్లమ్మ, మదర్స్, పిల్లలు పాల్గొనడం జరిగింది....

# సాగర్ డాక్టర్ కు జీవితకాల సాఫల్య పురస్కారం..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 17




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ: హిల్ కాలనీ నాగార్జునసాగర్ కు చెందిన డాక్టర్ గారపాటి కిషోర్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సర్జన్ గా జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. హిల్ కాలనీలో జన్మించిన కిషోర్ పాఠశాల విద్యను స్థానిక ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పూర్తి చేసి కళాశాల విద్యను స్థానికంగానే ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పూర్తిచేసి మెడిసన్ లో మంచి ర్యాంకుతో డాక్టర్ విద్యను పూర్తి చేసి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతని తండ్రి జోజి స్థానికంగా ఒక సాధారణ టైలర్ గా జీవితాన్ని కొనసాగిస్తూ తమ పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో తను చేసిన కృషి అంతా ఇంతా కాదు.గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవ లతో పాటు కార్పొరేట్ స్థాయి శస్త్ర చికిత్సలను చేరువ చేసిన డాక్టర్ గారపాటి కిషోర్ కుమార్ కు ఈ అరుదైన పురస్కారం దక్కింది. లక్షల రూపాయల వ్యయమయ్యే వివిధ రకాల శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందిస్తున్న జనరల్ సర్జన్ కిషోర్ సేవలను గుర్తించి సుమన్ టీవీ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ గారపాటి కిశోర్ అవార్డును అందుకున్నారు డాక్టర్ కిషోర్ కుపురస్కారం దక్కడంతో సహచర వైద్యులు, గ్రామస్థులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి జగదీష్, కోరే రమేష్.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 17




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి ఎంఈఓ గుండా కృష్ణమూర్తికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ మాట్లాడుతూ అనుముల మండల పరిధిలో పుట్టగొడుగులెక్క పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలపై చర్యలు తీసుకొని యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అమ్ముకుంటున్నా పట్టించుకోని విద్యా అధికారులు అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు కావున తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్,నాగరాజు, కార్తీక్ పవన్, శశి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

దుర్గంధ వాసనలో లక్ష్మీ నగర్ వాసులు
శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (ప్రజాగొంతుక)

మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజ్ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బీజేపీ నాయకులు ,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయగా వారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోన్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, గణేష్, జితేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివ రెడ్డి,రాము,పాపయ్య, పాల్గొన్నారు.



# గోపినగర్ బస్తీ లో ప్రత్యేక పారిశుధ్య పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (ప్రజాగొంతుక) :




బహిరంగ ప్రదేశంలో చెత్త వేయటం చట్టరీత్యా నేరం, మనమందరం కలిసి బస్తీని పరిశుభ్రంగా మారుద్దాం. మనం మారుదాం – మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పారిశుధ్యం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం, మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణకు మందులు చల్లడం, నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, నర్సింహ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ఎస్.ఆర్.పీ బాలరాజ్, నర్సింహా, మల్లేష్ యాదవ్, పెంటయ్య, సాయి, షైబాజ్, పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అధికారులతో కలిసి హఫీజ్ పెట్ లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 17 (ప్రజాగొంతుక) :**



హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఫ్లైఓవర్, ఈర్ల చెరువులో, ఆర్టీసీ కాలనీ మంజీరా రోడ్డులో, నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను జిహెచ్ఎంసీ కమిషనర్క ర్ణన్, డిసి మోహన్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఎస్సీ శంకర్ నాయక్, డిఈ శ్రీదేవి, ఏఈ ప్రతాప్, అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,వి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. రేవంత్ రెడ్డి మంత్రి, దుద్దిల శ్రీధర్ బాబు ,.పొన్నం ప్రభాకర్ ల నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్. గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ, హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు రేణుక,రమణమూర్తి,కనకమామిడి నరేందర్ గౌడ్,శేఖర్ ముదిరాజ్, రవి కుమార్,కరుణాకర్ గౌడ్,సంగారెడ్డి,పద్మ రావు, కనకారెడ్డి, కృష్ణ,శరత్,ప్రశాంత్, వినయ్, కార్తిక్ గౌడ్, ఆంజనేయులు,బంగారు బాబు, ఆంజనేయులు, సాయి యాదవ్, మల్లేష్,దయాకర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,లక్ష్మణ్,నర్సింగ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ నగర్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్రాగంనాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 17 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ లో నెలకొన్న డ్రైనేజీ పలు సమస్యలను అసోసియేషన్ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డితో కలిసి మంగళవారం పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ సమస్యను శాశ్వత పరిష్కార దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, రవి కిరణ్, రంజిత్,వెంకటేశ్వర్ రావు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 17)సూర్యాపేట:







ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ తెలిపారు. మంగళవారం సూర్యాపేటలో వాసవి క్లబ్ ల ద్వారా ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో 8 క్లబ్బుల ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, వాటర్ ట్యాంకులు, వ్యాపార అభివృద్ధికి పేద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్ ఆర్యవైశ్యుల ద్వారా ఏర్పడి భారత దేశంలోనే కాకుండా 25 దేశాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. 33 జిల్లాలో లక్ష మంది సభ్యులతో కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలో విద్య వైద్యం, వ్యాపార నిమిత్తం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష మంది సభ్యుల్లో పేద విద్యార్థులు చదువు కొరకు కోటి రూపాయలు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి పథకం కు 50 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు 300 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం కొరకు తక్షణ సహాయంగా కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యుల్లో చనిపోయిన వారికి 25వేల రూపాయలు సహకారం, పేద ఆర్యవైశ్యులకు వివాహం నిమిత్తం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 52 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్2024 నెల నుండి జనవరి నెల2016 వరకు 10 కోట్లతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. వాసవి క్లబ్ ద్వారా తాత్కాలిక కార్యక్రమాలు కాకుండా సమాజానికి ఉపయోగపడే శాశ్వత కార్యక్రమాలు నిర్వహించాలని సూర్యాపేట క్లబ్ నిర్వాహకులకు తెలిపారు. వాసవి వనిత క్లబ్ ద్వారా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్, దయాబెటిక్ క్యాంప్, పేద విద్యార్థులకు స్కాలర్షిప్, విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, సింగర్ కొండ రవీందర్ తోట శ్యాం ప్రసాద్, రాచర్ల కమలాకర్, గుండా శ్రీదేవి, బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరి, డిస్టిక్ ఇన్చార్జి గో సేవ మిట్టపల్లి రమేష్ వనితా క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి జెడిసి బుద్ధ శ్రీనివాస్ సెక్రటరీ పాలవరపు భవాని కోశాధికారి లకుమారపు పద్మజ తదితరులు పాల్గొన్నారు..

# పారేస్టు పోలీసుల దౌర్జన్యాలను ఖండించండి

ఏజెన్సీ గ్రామాల్లో దళిత గిరిజనులు నివసించే హక్కు లేదా...?
ఏజెన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్



మంగపేట // ప్రజా గొంతుక // ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తి కోయలు గుంపులు గుంపులుగా వచ్చివేలాది మంది ములుగు జిల్లా లోని వివిధ మండలాల్లోనీ గ్రామాల సమీప అటవీ ప్రాంతాలలో నివాసాలను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు వలస వచ్చిన గుత్తి కోయలు వారు నివాసం ఉంటున్న అటవీ ప్రాంతంలో వందలాది ఎకరాల దట్టమైన అడవిని విచ్చల విడిగా నరికి పొడు వ్యవసాయం చేస్తున్నారు ఈ విషయం స్థానికంగా ఉండే పారెస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళకు కట్టినట్లు కనపడ్డ కూడా వారిని ఏమి అనకుండా వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కళ్ళప్పగించి చోద్యం చూస్తున్నారు అంతే కాకుండా ప్రతిరోజూ పారేస్ట్ అధికారులు పోలీసులు వారు నివాసం ఉండే గూడాలను సందర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకుని వారికి కావలసిన సౌకర్యలు చేస్తున్నారు గుత్తియ గూడాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం వైద్య సదుపాయం నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు వారికి చేదోడు వాదోడుగా వ్యవహరిస్తున్నారు కానీ ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగిన ఈ ప్రాంత దళిత గిరిజనులకు ప్రజలు మాత్రం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో జీవించడానికి చిన్న చిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకుతుంటే మాత్రం పారస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళు కుట్టినట్లు అయి దళిత గిరిజన నిరుపేదలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు నిరుపేదల దళిత గిరిజనుల గుడిసెలను కూల్చడానికి జేసిబిలను ఉపయోగించి కూల్చుతున్నారు వారిపై లాటిదెబ్బలు బుట్ల తన్నులు తుపాకులతో బెదిరింపులు పేదల జీవితాలను చిన్న భిన్నం చేస్తూ వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు.ఇదెక్కడి న్యాయంపోరుగు రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తికోయలకు ఒక న్యాయం ఈ గడ్డపై పుట్టి పెరిగిన దళిత గిరిజనులకు ఒక న్యాయమా? ఇదేనా ప్రభుత్వ పక్షపాత వైఖరి ఓట్లకోసం నాటకాలు ఆడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు కళ్ళు మూసుకుని పోయాయా లేక కళ్ళు నెత్తికెక్కి తమాషా లాడుతున్నారా ! అని ఏ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్ అన్నారు

# యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి

**గండీడ్ జూన్ 17 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా**







గండీడ్ మండలం యునాని హాస్పిటల్కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల రెడ్డిపల్లి పాఠశాలలో యోగాను ప్రారంభించడం జరిగింది. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ప్రతిరోజు సూర్య నమస్కారాలు ఆసనాలు మరియు జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి ప్రాణయామం, యోగ ముద్ర,జ్ఞానముద్ర , ఆది ముద్ర సూర్య ముద్ర, ముద్ర ప్రాణయమాలు చేయించడం జరిగింది ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే ఆరోగ్యంగా మనసు ప్రశాంతంగా ఉంటుందని సూచించడం జరిగింది ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి . వర్షాకాలం ప్రారంభం కాబట్టి విద్యార్థులకు చేతులు ఎలా కడుక్కోవాలో అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాగిణి మేడం మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం యోగా చేస్తూ ఉంటే రాబోయే కాలంలో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని చెప్పడం జరిగింది. అంతర్జాతీయ యోగ డే ఈనెల 21 ఘనంగా నిర్వహించాలని ఆయుష్ శాఖ పేర్కొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి ,గండీడ్ యునాని హాస్పిటల్ యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి, ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప, ఏఎన్ఎం నర్సులు , మరియు ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలపై ఫోకస్ మౌలిక సదుపాయాలు, పఠన సామర్థ్యాలపై పరిశీలన

తెలకపల్లి మండలంలో పాఠశాలల తనిఖీ చేసిన డీఈఓ రమేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



తెలకపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యా నిర్వహణ, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా తనిఖీ చేపట్టారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ఎంతగా అర్థవంతంగా బోధిస్తున్నారన్న అంశంపై డీఈఓ ఆరా తీశారు. విద్యార్థులు చదవడం, రాయడం, గణితం వంటి ప్రాథమిక నైపుణ్యాల్లో అభివృద్ధి చెందుతున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, పాఠశాల భవనం వంటి మౌలిక సదుపాయాలను సమీక్షించారు.విద్యార్థుల హాజరుపైనా డీఈఓ దృష్టి సారించారు. పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్నారా అనే విషయంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల వయస్సు గల ప్రతి విద్యార్థిని స్కూల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయా లేదానేదీ పరిశీలించారు. ప్రస్తుత సాంకేతిక శిక్షణలో భాగంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తరగతులు ఎలా నడుస్తున్నాయోనూ డీఈఓ రమేష్ కుమార్ సమీక్షించారు. ఆ తరగతుల కోసం ఉపయోగిస్తున్న కంప్యూటర్ల పనితీరును తనిఖీ చేశారు.ఈ సందర్భనలో డీఈఓతో పాటు జిల్లా అకాడమిక్ అధికారి షర్ఫుద్దీన్ కూడా పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025

# నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాల్సిందే

రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు రోడ్ల నిర్మాణ పనితీరు పై అధికారులు,కాంట్రాక్టర్లతో సమీక్షలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి శాఖ ల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి అధికారులు,రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు,ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.వీటితోపాటు అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం(తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతి పై ఆరా తీశారు. వీటితోపాటు నియోజకవర్గంలో ఎచ్ ఏ ఎం కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు.ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి ఎప్పటి వరకు పూర్తవుతాయని ఆరా తీశారు.ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్ల టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్ పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పు తో నాణ్యతతో నిర్మించాలన్నారు. నియోజకవర్గం లోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో ఏ రోడ్డును చూసినా కూడా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు.. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతోపాటు, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్,ఆర్ అండ్ బి మునుగోడు డి ఈ శరత్ చంద్ర, పి ఆర్ ఎ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలుఆర్థికంగాబలోపేతం కావాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గోన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని మాట్లాడుతూ,, ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టేందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ప్రకటన గ్రామాలలో స్థానిక సందడి.

శివంపేట.ప్రజా గుంతక న్యూస్,జూన్ 17:

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలతో ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆశావహులలో సందడి నెలకొంది. గ్రామాలలో రాజకీయాలు జోరందుకున్నాయి. ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఆయా పార్టీలో వ్యూహరచనలు చేస్తున్నాయి. మెదక్ జిల్లాలో 492 గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు 189, జడ్పీటీసీలు 20 స్థానాలు ఉన్నాయి. అయితే ఈ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఇంకా క్లారిటీ లేకపోవడంతో పోటీదారుల్లో సంగీతం నెలకొంది.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 17,



రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్ రూట్ లో ఉన్న 10వ బ్లాక్ లో సుమారు 25.00 లక్షలతో వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఈరోజు జలమండలి డిజిఎం శివకృష్ణ,మేనేజర్ లోకేష్ మరియు స్థానిక బస్తీ వాసులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే డ్రైనేజీ పని పూర్తి అయిన వెంటనే త్వరలోనే నూతన సీసీ రోడ్ కూడా వేయిస్తారు అని కార్పొరేటర్ స్థానికులకు తెలుపడం జరిగింది.వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీటర్,హబీబ్,సామ్రాట్,రంజీ,శ్రీకాంత్ నాయక్,సిఎం మల్లేష్,బైకన్ నవీన్ యాదవ్,హన్మంతు,రమేష్,సత్తయ్య,వసంత్ తదితరులు.



# శంషాబాద్‌లో అభివృద్ధికి మరో అడుగు

20వ వార్డులో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డులు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
శంషాబాద్, జూన్ 17 (ప్రజా గొంతుక ప్రతినిధి):

శంషాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 20వ వార్డులో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రేఖా గణేష్ గుప్తా మాట్లాడుతూ, "ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శంషాబాద్ అభివృద్ధి బాటలో దూసుకుపోతోంది. ముఖ్యంగా 20వ వార్డుకు అధిక నిధులు కేటాయించడం అభినందనీయం. శంషాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చేందుకు ఇదొక కీలక మెట్టు" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, రాష్ట్ర నేత గణేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు కోలన్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోసదరంసర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతంచేయాలని,

అధికారులనుఆదేశించిన జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్. ప్రజా గొంతు ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీప్రక్రియనుమరింత వేగవంతంచేయాలనిప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైనచర్యలుతీసుకోవాలని జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖఅధికారులనుఆదేశించారు.మంగళవారంజిల్లాకలెక్టర్,సమీకృతసముదాయం కార్యాలయంలోని ఐడీఓసీకాన్ఫరెన్స్,హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టినసదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, స్లాట్,బుకింగ్,విధానం,పెండింగ్ దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్,ప్రభుత్వఆసుపత్రిలో విభాగాల వారీగా చేపట్టినపనులపైసిబ్బందినిఅడిగితెలుసుకున్నారు.ఎంతమంది స్లాట్‌లు బుకింగ్,చేస్తున్నారు.దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఎంత మేరకుక్లియర్,చేస్తున్నారనిఅడిగిసదరంక్యాంపుకు సంబంధించి జిల్లా కలెక్టర్,వివరాలుతెలుసుకున్నారు. మౌలిక వసతులు,మానవవనరులఅంశాలనువివరణాత్మకంగాఅడిగితెలుసుకున్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనేదృక్పథంతోసదరంస్లాట్‌లసంఖ్యను మరింత పెంచాలని జిల్లాకలెక్టర్అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగంలో పెండింగ్‌లో ఉన్నదరఖాస్తులనుపూర్తి చేయాలనిజిల్లాకలెక్టర్ అన్నారు. అల్పదృష్టి, వినికిడి లోపం తదితర దరఖాస్తులను క్లియర్ చేయాలనిజిల్లాకలెక్టర్అన్నారు.వచ్చినదరఖాస్తులవివరాలనుడిజిటల్‌గా నమోదు చేయాలని జిల్లాకలెక్టర్,సూచించారు. వచ్చే నెలలో మెగా క్యాంప్,నిర్వహించిపెండింగ్ దరఖాస్తులను పూర్తిగాక్లియర్,చేయాలని ఆయా దరఖాస్తుల క్లియరెన్స్,ప్రక్రియలోసంబంధిత శాఖల మధ్య సమన్వయంఅవసరమని,ప్రణాళికాబద్ధంగాముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వాసుపత్రిలో సి.టీస్కాన్,సేవలుత్వరగాప్రారంభించాలని జిల్లాకలెక్టర్,ఆదేశించారు. ఈ,సమావేశంలోఅదనపుకలెక్టర్,నర్సింగరావు,ఆసుపత్రిసూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా, మెడికల్,కళాశాలప్రిన్సిపాల్ నాగేశ్వర్, వైద్య సిబ్బంది, సదరం ఆఫీస్ ఆపరేటర్,సురేందర్,ఆరోగ్యశాఖఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు బస్తీ దవాఖానా లలో పనిచేయుటకు గాను వైద్యాధికారులు – 08 పోస్టుల కొరకు దరఖాస్తులను కోరనైనది. పూర్తి వివరాల కోరకు జిల్లా వెబ్ సైట్ %ఘఘ.జూవఎఝజూఝశ్రీశ్రీఱ.వశ్రీఝఅస్త్రుఝఖ.స్త్రశీజ.ఱఅ% లో చూడండి.

బుధవారం 18 జూన్ 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శంషాబాద్ 8వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

బృందావన్ టౌన్‌షిప్‌లో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్, జూన్ 17 (ప్రజా గొంతుక ప్రతినిధి):

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులోని బృందావన్ టౌన్‌షిప్‌లో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ పాల్గొన్నారు. ఇప్పటికే పూర్తైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానంగా ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు."అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి చేపట్టిన తీరుకు మేము రుణపడి ఉంటాం," అని స్థానికులు తెలిపారు. మురళీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ:"8వ వార్డులో అవసరాల మేరకు అభివృద్ధి పనులు,జరుగుతున్నాయి. ఇందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కేటాయించిన నిధులే కారణం," అని చెప్పారు.కాలనీవాసి బాలరాజ్ స్పందిస్తూ:"డ్రైనేజీ, రోడ్డు అవసరాన్ని గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న మురళీకృష్ణకు మా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్. గణేష్ గుప్తా, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సాయిల్ కుమార్, అజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొలన్ మహేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రఫిక్ తదితరులు పాల్గొన్నారు.




# కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ హెల్త్ క్యాంప్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జూన్ 17,

కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ ఆధ్వర్యం లో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి కొల్లూరులో కేర్ ఆండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మరియు అందరికీ భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి , శ్రీనివాస్,సాయివెంకట హర్ష, మహిళ సంఘం తరపున అంజలి, అనసూయ, అలివేలు, ఊర్మిల, సి.హెచ్.సతీష్ గౌడ్, పి. సతీష్ గౌడ్ , డాక్టర్లు పృథ్వి, సాహిత్, కల్పన, నర్సింగ్ స్టాఫ్ విభాగానికి చెందిన స్వాతి, భార్గవి, రోహిత, శిల్ప, పవిత్ర, ల్యాబ్ టెక్నీషియన్స్ మహేష్ ఫార్మసీ విభాగానికి చెందిన లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్య లో పాల్గొని మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతం చేసారు.

# రైతుల అకౌంట్లోకి రైతు భరోసా డబ్బులు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 6,20,251 మంది ఖాతాల్లోకి డబ్బులు.

హర్షం వ్యక్తం చేసిన పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 17:



వానాకాలం రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమవుతున్నాయి. సోమవారం మొదటి రోజు మెదక్ జిల్లాలో 1,95, 037 మంది రైతుల ఖాతాలలో 89,80,45,422, సంగారెడ్డి జిల్లాల్లో 2,18,180 మంది రైతులకు 1,16,32,38,056, సిద్దిపేట జిల్లాల్లో 2,07,035 మంది రైతుల ఖాతాలలో 1,11,59,29,802 జమ అయ్యాయి. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెలో సాగు పనులు ప్రారంభమవుతున వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు కొండంత భరోసా ఇచ్చిందని మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని మరోసారి రుజువు చేసిందని అన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

రైతు భరోసా నిధులు విడుదల పట్ల హర్షం ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినిల్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం లక్ష్మీనగరం లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాల సమయంలో రైతు భరోసాను ప్రారంభించి రైతులకు సరైన సమయంలో పెట్టుబడి సాయం కింద రైతుభరోసా పథకం అమలు చేసి రైతుల బ్యాంకు ఖాతాలలో నిధులు జమ చేయడం శు భ పరిణామం అని అన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది పైగా రైతులకు ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా నిధులు చెల్లించడం రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తూ, రైతులకు ఎంతో మేలు చేసిందని, త్వరలోనే రైతులకు పనిముట్లు కూడా అందించి రైతులకు ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబోతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వలన కలిగే ఇబ్బందులు సరిచేస్తూ, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుంచి మొదటి తారీకునే జీతాలు పొందే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ సాధ్యం కాదని ప్రతిపక్షాలు విమర్శలు చేసినా.. రుణమాఫీ చేసి చూపించిందని , రైతులకు ఉచిత కరెంటు అందిస్తూ నిరంతరం రైతుల కోసం, ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కొనియాడారు. రైతులకు అనేక రకాలుగా ఉపయోగపడుతూ ప్రజా ప్రభుత్వంగా,రైతు ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరపు అప్పల రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్దిరామి రెడ్డి, శ్రీనివాస్ రావు, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# పల్లవికి విద్యాసాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

తండ్రి లేని బాలికకు చదువులో భరోసా ఇచ్చిన ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, జూన్ 17 (ప్రజా గొంతుక):

తండ్రి లేకుండా ఎదుగుతున్న సంఘాయిపల్లి గ్రామానికి చెందిన పల్లవికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. భర్త నరేష్ అకాల మరణంతో చదువు కొనసాగించలేక బాధపడుతున్న రమాదేవి, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను ఆశ్రయించింది.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్, "పేదరికం చదువుకి అడ్డు కాదని చూపించాలి. బాలిక భవిష్యత్తు కోసం సమాజం కలిసివచ్చి చేయూతనివ్వాలి" అంటూ పల్లవికి ఆర్థిక సహాయం అందజేశాడు."విద్య కోసం ఎదురయ్యే ఆటంకాలను తొలగించాలి" %-% ఉప్పల వెంకటేష్"తండ్రి లేని పిల్లలు చదువులో వెనకపడకుండా చూసుకోవాలి. ఒక్కరి జీవితాన్ని మార్చగలిగితే అదే నిజమైన సేవ" అని చెప్పాడు.పల్లవి తల్లి రమాదేవి స్పందిస్తూ, "ఈ కష్టకాలంలో అండగా నిలిచిన వారికి మా కుటుంబం జీవితాంతం కృతజ్ఞతలు చెబుతుంది" అని పేర్కొంది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింహా, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, జర రాయి గౌడ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ జానకిపురం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం ఎం ఎస్ పిజిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పాల్గొని జులై 7న 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు మరియు మందకృష్ణ మాది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన గ్రామ నూతన కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా తేలపుట్ల గోపి మాదిగ ఎన్నికకావడం జరిగింది.

1. చిలక నరేష్ అధికార ప్రతినిధి
2. కర్లకుంట హర్షవర్ధన్ ప్రధాన కార్యదర్శి
3. పెరబత్తిని పవన్ ఉపాధ్యక్షుడు
4. కోట నాగబాబు కార్యదర్శి

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రకాశం మాదిగ, కోట గోపి మాదిగ, కోట లోకేష్ మాదిగ, మేకల మురళి మాదిగ, చిలక రేవంత్ మాదిగ గ్రామ పెద్దలు గద్దల పెద్ద పుల్లయ్య మాదిగ చిలక సూర్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజినీరింగ్ కళాశాలలలో డొనేషన్ దోపిడీపై బీజేవైఎం ఆగ్రహం

విద్యార్థులను నిలువునా మోసగిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోండి- బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,సేవెళ్ల మహేందర్

హైదరాబాద్, జూన్ 17 (ప్రజా గొంతుక ప్రతినిధి):




రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలలో డొనేషన్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ నేతృత్వంలో సోమవారం హైదరాబాద్‌లోని విద్యా మండలి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ.మహేందర్ మాట్లాడుతూ "ఇంజినీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియలో పారదర్శకత లేకుండా, డొనేషన్ల పేరిట విద్యార్థులను మోసగిస్తున్న కళాశాలలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించాలి. అలాంటి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ పెండింగ్ బాధ్యత ప్రభుత్వానిదే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అప్పటికే స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లభించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విద్య అనేది సేవ, వ్యాపారం కాదని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడే విధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని కళాశాలలపై విద్యా శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, తరుణ్, చితరంజన్, కుమార్, సంతోష్, ప్రధాన కార్యదర్శులు సామల పవన్, గణేష్, సురేష్, కోశాధికారి యోగి, కార్యదర్శులు ప్రవీణ్, అశోక్, నాయకులు సుధీంద్ర శర్మ, అరవింద్, వినీత్, అనిత, మహేందర్, భగీరత్, నితిన్, అవినీష్, నరేన్, గోవర్ధన్, రామకృష్ణ, ఆకాష్, అరుణ్, చక్రి, వినేయ్, రాఘవేంద్ర, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 18 జూన్ 2025



# గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

బిఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చెప్పారు. కేటీఆర్ ను ఏసీబీ ప్రశ్నించడం చట్టపరమైన పనిగా గుర్తించాలని గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎన్ని కేసులు పెట్టినారో ఆత్మ విమర్శన చేసుకోవాలని ఈ సందర్భంగా హితువు పలికారు. మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రజాపాలనకు మద్దతు పలికారు. రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు ముందుకు సాగడంతో ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ స్థానిక నాయకులతో కలిసి పాలభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్, వెలుపుల కిష్టస్వామి, కర్కా మోహన్ రెడ్డి, కర్రే లక్ష్మారెడ్డి, గోపు కోమల్ రెడ్డి, కర్కా భాస్కర్, అంబుల శంకర్, మకోటి లక్ష్మయ్య, గంట లక్ష్మయ్య, దేవుడి రాజిరెడ్డి, గాజుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు దినచర్యగా యోగకు సమయం కేటాయించాలి..

– డిఎంహెచ్వో డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద విభాగం ద్వారా నిర్వహించామని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, శారీరక శ్రమ లేకపోవడం వలన అసంక్రామిక వ్యాధులు అయిన రక్తపోటు, మధుమేహం మరియు ఒబేసిటీ లాంటి వ్యాధులు వస్తున్నాయి అని అన్నారు. కావున జీవన శైలిని మార్చుకొని, ప్రతిదినం కొంత సమయాన్ని వెచ్చించి యోగ చేయాలని అని అన్నారు. యోగ వలన శరీర అవయవాలు స్ట్రెచ్ కావడం జరిగి, శారీరక శ్రమ కలుగుతుంది మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది అని అన్నారు. అందుకే రోజు యోగను దిన చర్య లో భాగం చేసుకోవాలి అని అన్నారు. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం వృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ మరియు జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ అరుణ, డి.పి. ఎం. ఓ. విద్యా సాగర్, ఆయుష్ వైద్యులు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో

# ఇరుకుల రామకృష్ణ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్17) సూర్యాపేట: వాసవి ఇంటర్నేషనల్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు సేవా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సూర్యాపేటకు విచ్చేసిన వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుక్కుల రామకృష్ణ ను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆర్యవైశ్య మహాసభ నాయకులు కొనియాడారు. ఇటీవల నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులను ఇరుకుల రామకృష్ణ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు మా శెట్టి అనంత రాములు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్ల లక్ష్మీకాంత్ వాసవి క్లబ్ మాజీ గవర్నర్ రాచర్ల కమలాకర్, శ్రీరామ్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాం ప్రసాద్, వాసవి ఇంటర్నేషనల్ నాయకులు వెంపటి శబరినాథ్ తదితరులు ఉన్నారు...



# రైతు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోండి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 17: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ కమలాద్రి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ సమస్యల పరిష్కారానికై రైతులు ఇచ్చిన ఫిర్యాదులను తీసుకోవడం జరిగింది. భూ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తానని తహసిల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డిఓ మహిపాల్, ఉపతహసిల్దార్ షఫియోద్దీన్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, కుమ్మరి ఆంజనేయులు, గ్రామస్తులు రైతులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# రైతుల అకౌంట్లోకి రైతు భరోసా డబ్బులు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 6,20,251 మంది ఖాతాల్లోకి డబ్బులు.

హర్షం వ్యక్తం చేసిన పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 17: వానాకాలం రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమవుతున్నాయి. సోమవారం మొదటి రోజు మెదక్ జిల్లాలో 1,95, 037 మంది రైతుల ఖాతాలలో 89,80,45,422, సంగారెడ్డి జిల్లాల్లో 2,18,180 మంది రైతులకు 1,16,32,38,056, సిద్దిపేట జిల్లాల్లో 2,07,035 మంది రైతుల ఖాతాలలో 1,11,59,29,802 జమ అయ్యాయి. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెలో సాగు పనులు ప్రారంభమవుతున వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు కొండంత భరోసా ఇచ్చిందని మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని మరోసారి రుజువు చేసిందని అన్నారు.

# పోలిస్ స్టేషన్ల ఆకస్మికంగా తనిఖీ

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 17)



జిల్లా ఎస్.పి.డి. వి శ్రీనివాస రావు ఐ.పి.ఎస్ హవెలి ఘణపూర్ మరియు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ సత్యనారాయణ జిల్లా ఎస్.పి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్.పి అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీయస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ రూరల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం

# మండల స్థాయి ఎంపిక... ఎంఈఓ వై. రమేష్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల ఎంఈఓ వై . రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, క్రీడా పాఠశాల ఎంపిక కోసం సమాచారం సేకరించామని ఈ యొక్క క్రీడా పాఠశాలలో ఎంపికను బుధవారం దాసరి పద్మా హన్మయ్య జడ్పిహెచ్ఎస్ కనగర్తి పాఠశాలలో మండల స్థాయి క్రీడ పాఠశాల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పాఠశాల ఎంపికకు పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు 01-09-2016 నుండి 31-08-2017 మధ్య పుట్టిన వారై ఉండాలి. ఈ యొక్క పాఠశాల ఎంపికలు 4వ తరగతికి నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పాల్గొనే క్రీడాకారులు మూడవ తరగతి మార్కుల మెమో మరియు నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకుని రాగలరు. దీనికి సంబంధించిన ఫిజికల్ టెస్టులు గురువారం రోజున నిర్వహించడం జరుగుతుంది. గురువారం ఉదయం 9:30 నిమిషాలకు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు గురువారం ఉదయం 9:30 కు ఓదెల మండలం కనగర్తి హై స్కూల్ నందు పాల్గొనవలసి ఉంటుంది అని ఎంఈఓ రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పాఠశాలల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం కృషి...







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంకాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట, తారుపల్లి గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం మిర్జాంపేట గ్రామం ?13 లక్షల రూపాయలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతు భరోసా ఈ వర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుంది అన్నారు. ఇప్పటికే రెండు ఎకరాల వరకు ప్రభుత్వం అందజేసింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాతో పాటు, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుంది అన్నారు. రైతుకు లాభం చేసిన ప్రభుత్వం ఈ 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరుగుతుంది అన్నారు. నేను నియోజకవర్గంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అందించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా ఈ వేసవి కాలంలో టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలను కూడా కాపాడడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ,మట్టి మాఫియా జోరుగా జరిగిందని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇసుక మాఫియాను అరికట్టి ఎవరైనా ఇల్లు కట్టుకుంటే వారికి ట్రాక్టర్ల ద్వారా తీసుకపోయేందుకు వెసులుబాటు కల్పించాను అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు అన్నారు. వరితో పాటు రైతులు పంట మార్పిడి చేసి అధిక లాభాలు పొందాలని రైతన్నలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మునీర్,తుల మనోహర్ రావు,శివకృష్ణ, బంగారి రమేష్, మాదాసు సతీష్, ఎండీ సజ్జు, సబ్బానీ రాజమల్లు, ఓరిగంటి కొమురయ్య, రానవేణి శ్రీనివాస్, ఎండీ ఇబ్రహీం,మరియు మండల నాయకులు మరియు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఎంపీడీవో పూర్ణచందర్ మరియు ఆయా గ్రామాల ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.